15-11-78

పి. సూర్యప్రకాశరావు

# వారూ అర్హులు కారా?



కష్టాలు కడగడానికి ఆ వూరొచ్చి, కొన్నాళ్ళకు ఆ వూళ్ళో హోటలుకే కామందై, కంట్రోలు సిమెంటు లోంచి కాంట్రాక్టు ల్లోకి దిగి, ఆయన కట్టిన ప్రభుత్వ భవనాలు పిల్లలు ఇసుకలో కట్టుకునే బుల్లి బుల్లి ఇళ్ళల్లా ముట్టుకుంటే పడిపోతున్నాయని గిట్టని వాళ్ళెవరో పుకారు పుట్టించగా, ప్రభుత్వం దర్యాప్తు జరిపి కేసులు పెడితే—

గంట కింతని కాంట్రాక్టుతో బుర్ర ల్లేని గొర్రె ప్రజలను లారీలలో చేరవేసి, కోర్టు ముందు జేజేలు కొట్టించి, అటు ప్రభుత్వాన్ని అదర కొట్టి, ఇటు మునసబ్ మాజిస్ట్రేట్‌ని బెదర కొట్టి పెట్టిన కేసులన్నీ కొట్టేయించుకోవాలని ఉబలాట పడితే

ఎంతటి కారణజన్ముడైనా తప్పు చేసినప్పుడు కోర్టుకి రావడం తప్పదని తల మీద వెండి రంగు వెంట్రుక లొస్తున్న మాజిస్ట్రేట్ అనడం వలన నవ్వు లుడక్క

ఇప్పుడు వూళ్ళో జరగబోయే తతంగం తనకు జరిగితే ఖర్చుకి వందింత లిస్తానని కబురంపించాడు కంట్రాక్టరు భైరవమూర్తి.

వచ్చిన రోగాల్ని అంచె లంచెలుగా మందుల బెడ లూ నుంచి మూత్రం రక్తం గుండె డాక్టర్ ఫ్రెండ లను

కత్తి చేత పుచ్చుకుని డబ్బడిగి ఎల్లి గవ్వ లేదని కాళ్ళమీద పడ్డ నిర్భాగ్యుల్ని నిర్దయగా కోసి అవశేషము చేయకుండా విసుగుతో కోసిన కడుపులు కుట్టి వేసే సర్జన్ పోదరుల్ని—

ప్రజల జబ్బుల డబ్బుతో పోషిస్తున్న డాక్టర్ రావుగారు ఉబలాట పడిపోతున్నాడు ఎందుకో?

రాజ్యాంగంలో కొత్తగా చేర్చబడ్డ ప్రాథమిక బాధ్యతల్ని గాలికి వదిలేసి, హక్కుల్ని మాత్రమే వూరి ప్రజలకు నూరి పోసి నోటితో పోయే దానికి నొసలి ఉపయోగించమని చెప్తూ—

సెంటు భూమి తగాదాల్లో క్లయింట్ల హెక్టర్ల భూముల్ని స్వాహా చేస్తూ—

మాటల నేర్పుతో న్యాయసూత్రాల కన్నాల్లోంచి గున్న ఏనుగుల్ని సునాయాసంగా బయటకు తీస్తూ—

పట్టపగలు నడి రోడ్డుమీద మర్డర్ చేసి ఆయన దగ్గర కెళ్ళండి చాలు మర్డరు కాస్తా చాలా ఆర్డినరీగా కొట్టేయించేస్తాడు కోర్టులో అన్న నమ్మకాన్ని, ఆ వూరి ప్రజలకు కలిగించిన లాయర్రావు (లయ్యర్ రావు) కూడా ఎంతో హడావుడి పడిపోతున్నాడు.

చదివిన ఏ వెధవ బాగు పడ్డాడని అయిదో క్లాసులో పాడు చదువు ఆపేసి, సీమ సరుకు సీసా కాయల్ని చిన్నప్పుడే మానేసి, ఇప్పుడు నాటు సరుకు పీపాంతో పట్టేస్తూ, అచ్చోసిన ఆబోతులా ఎందుకూ పనికిరాక వూరి మీద తిరుగుతూ, మూడు మర్డర్లు పది పైచిలుకు మాన భంగాలు చేసి రాజకీయాలకు అర్హత సంపాదించిన పాపారావు, ముందు కాస్త జంకినా నోటుకు మరిగిన వోటర్లు మహాత్ముల్నే ఎన్నుకోవడం లేదన్న నమ్మకంతో నిలబడి, నిస్వార్థంగా ప్రజా సేవ చేస్తూ నీతి నిజాయితీ మీద నిలబడిన ప్రత్యర్థికి డిపాజిట్ పోగొట్టి పెరట్లో కూర్చో పెట్టించి, ఎం. ఎల్. ఎ. అయిపోయి—

ఈ సారెలాగూ మంత్రి పదవి రాలేదు కాబట్టి ఇటువంటిదేమైనా సందడి చేస్తే కాని ఆ పదవి దక్కేటట్టు లేదని నిర్ధారణ కొచ్చి, తనుకూడా హడావుడి మొదలెట్టాడు.

ఆంధ్ర కళామతల్లి రెండు కళ్ళూ ఒక దాన్నొకటి పొడుచుకోవడం మానేసి కళాఖండాలు తీయడం ప్రారంభించిన తరవాత, ఈ మధ్యనే నిరుద్యోగులైన పేద ముద్దుల ప్రేక్షక మహాశయుల మీద జాలి పడి చేరదీసి—

వాళ్ళ చేత అర్జెంటుగా ప్లేటు మార్పించి రాత్రికి రాత్రి ఆమె కొక అభిమాన సంఘం ఏర్పరుచుకుని అవుట్‌డోర్ షూటింగ్ వంకతో

అమలాపురం వచ్చి ఆటోగ్రాఫ్స్ ఇవ్వడం కోసం ఆమె అభిమాన సంఘం కార్యదర్శికి కబురు పెట్టింది ఆంధ్రుల వర్ధమానతార. అంతెందుకు ఇంట్లో ఉంటున్న పెళ్ళాం మొహం మొత్తడం వలన నాటకాల్లోని హీరోయిన్లకు అలవాటు పడి, స్త్రీ పాత్ర ఉన్న నాటకాల్లో మాత్రమే నటిస్తానని పట్టుబడుతున్న ఆ వూళ్ళోని నాటకాలరాయుడు కూడా కంగారుగా పరుగెడుతున్నాడీ రోజుల్లో.

పత్రిక అట్టమీద ఆంధ్రుల అభిమాన తార ఒడిసిన తొడల్ని చూసి తరించి పోయానని, వచ్చే సంచికలో ఫలానా నటి ఒంటి బిగువుల్ని కంటికి నిండుగా కవర్ ఫోటోతో ముద్రిస్తారని నిద్ర లేకుండా ఎదురు చూస్తున్నా ననో—

మన పత్రికలో వస్తున్న సీరియల్ చదువుతూ మా వూళ్ళో నిద్ర లేక బాధ పడుతున్న వాళ్ళు చాలా మంది నిద్ర మాత్రలు మానేసినా కూడా గుర్రు పెట్టి నిద్ర పోతున్నందువల్ల ఇక్కడ మందుల షాపు వాళ్ళు కుళ్ళి పోతున్నా రనో.

ఉత్తరాలు రాసి రాసి తెలుగు పత్రికల స్థాయిని పెంచి—

ఒక శుభ ముహూర్తాన పెళ్ళాం పేర పంపిన కథ పడడం వలన హఠాత్తుగా రచయితగా మారిన ఆ వూరి ఉత్తర రచయిత కూడా ఆశ పడిపోతున్నాడు.

* * *

సభా ప్రాంగణం జనంతో కిటకిట లాడిపోతోంది.

ఆ వూరు వూరంతా కదిలి వచ్చేటట్టు చేయగలిగారు అక్కడ కార్యకర్తలు.

మైకులో అయిదుగురి పేర్లు చెప్పారు. మైకులో వారి పేర్లు వినపడిన వెంటనే మైకు ఆగి పోయినట్టు కంగారు పడ్డారు కొంతమంది. మైకు విలువ ఇంత దిగజారి పోయిందా అని బాధ పడ్డారు మరి కొంతమంది. అసలు అటువంటి సమయాల్లో వాళ్ళ పేర్లు తలవడమే అశుభమని అభిప్రాయ పడ్డారు మరింకెంతోమంది.

వాలంటీర్లు వాళ్ళ కోసం వేట మొదలు పెట్టారు. పాకీ పైడమ్మ కంగారు పడిపోయింది. అక్కడేదో మీటింగ్ లాంటి దేదో జరుగుతుందని తెలిసి ఎవరూ అడక్కపోయినా తానంతట తానే ఆ హాలు ముందూ వెనకా బాగానే శుభ్రం చేసింది. చెత్తా చెదారం పోగులు పెట్టి పిల్లా, పిల్లోణ్ణి పిలిచి, మునిసిపాలిటీ చెత్త లారీ వస్తే అందులో ఎత్తేయమంది.

ఓరోరి దేవుడో— పోగు ఇలా ఉంచేసి పట్టున్నారు. కూలి లేత్తానికే పిలుస్తున్నారు బాబోయ్ అని సన్నగా శోకాలు పెట్టబోయింది పైడమ్మ. చీపురు తేవడానికి దొడ్డి గుమ్మం వైపు వెళుతున్న పైడమ్మను వెనకనే నిలబడి ఉన్న వాలంటీర్ వారించాడు.

ఈ మీటింగ్ సంబంధించి వచ్చిన ఉత్తరా లన్నీ సకాలంలోనే అంద చేశా డతను. సభ జయప్రదం కావాలని అసంఖ్యాకంగా వచ్చిన శుభ సందేశాలు కొన్ని ఇప్పుడు చిరునామాలకు వచ్చినా అవన్నీ అరగంట క్రితమే రాత్రింబవా సెక్రటరీగారికి స్వయంగా ఈ హాలు దగ్గరే అందజేశాడు.

చంటి దాని ఒంటిమీద జ్వరం ఇంకా దిగడం లేదేమిటా అనుకుంటూ ఎవరి ఉత్తరం మరెవ్వరికైనా ఇచ్చానేమో నని తనని తాను తిట్టుకుంటున్నాడు రామయ్య. కాని వెనకనే నిలుచున్న వాలంటీర్ రామయ్య వైపు చూస్తూనే ఉన్నాడు.

వేసుకున్న చొక్కా కున్న అతుకుల కంటె ఎక్కువ గానే అతుకులు వేసుకున్న సైకిల్ ట్యూబ్ మొన్న పేలిపోయినప్పుడు, నిన్న బెజవాడ బస్సు, ఇవాళ ఎక్స్‌ప్రెస్ రైలు ఆలస్యమైనప్పుడు తప్పితే మరెప్పుడూ తను పేపరు ఆలస్యంగా అందివ్వ లేదెవరికీ. అలా నా ఎందుకు పిలిచారో ఏమిటో అనుకుంటున్న ఇబ్బందిగా వెనక్కి తిరిగి చూసి గతుక్కు మన్నాడు. వాలంటీర్ చిన్నగా నవ్వుతున్నాడు అతన్ని చూసి.

చైర్మన్‌గారి చిన్న కూతురికి ఎన్నో సార్లు చెప్పింది తను. రాత్రికి ఎరుపు గొట్టాలు, ఉదయం పచ్చటి బిళ్ళలు వేసుకోవాలని. కాని ఆ మహాతల్లి రెండూ కలిపి పొద్దున్నే బద్ధకంగా ఆవలించి వేసేసుకుంటుంది. ఫలితం వాంతులు, వికారం. చైర్మన్‌గారు కూడా వస్తుంటారు మీటింగ్‌కి. ఏమైందా ఏమిటా అని మరియమ్మ చుట్టూ చూస్తే ఇద్దరు వాలంటీర్లు తనవైపే వస్తున్నారు.

రెండో ఆట సినిమా చూసి స్నేహితురాళ్ళతో

## ఎవరా జీవించేది?

### మాదిరాజు రంగారావు

నింగి విరగబడి నవ్వే స్నిగ్ధ క్షణం
ఎన్ని కథలో! ఇప్పుడైతే చుక్కలుగా
మారి, మనసు పొరలో దాగేను, మరో
రాత్రి నిదుర అలపై తేలే మతిలో.

* * *

భూమి కనే కలలు కొన్ని వాస్తవమై
ఆకు దారులయి వెల్గనీ ఉదయం
ఈ సమయం జడభరాన్ని దులుపుకొనీ
శక్తిమయం, మనిషి జీవనం అవనీ.

* * *

ఎంత పన్నినా వెలుగులో వ్యూహం
నీడ వెనకనే అవతరిస్తుంది.
అప్పుడప్పుడూ ప్రతిఫలిస్తూనో
సన్న సన్నగా ముఖ తలంపైన

* * *

తరలేను ఊహలు పిట్టల గుంపుల వలె
దిశలన్ని క్రమ్మిన సన్నని ధూళిరపొర
ఎదురైన, వాస్తవ చిత్రపరంపరలను
తనలో ఇముడ్చుకొనీ కదలేను బ్రతుకు

* * *

ఈ బ్రతుకులో బిందువులను
రేఖల వలె సంఘటనలు
ఎక్కడనో? క్రమించి కలిసి
చిత్రగతులు చూపగలవి

* * *

ఏ క్షణాన ఏ జంతువు మనపై
దూకి హింస గావించి వదలునో?
అందుకే అవశ్యం మెలకువతో
అంతో! ఇంతనో! రక్షణ వలయం

* * *

జాతి పేర, మతం వంతున నిప్పులు
చిమ్మి, పెట్టిన సర్వంసహ ఇప్పుడు,
నాల్గు దిక్కుల పొందాలి రసార్ద్రత
నవ్యమానవతా వర్ష మనోజ్ఞమై

* * *

నిన్న రేగిన అలజడి క్రమ్మి
అగ్ని వర్షం నిప్పుడు కురిసేను
గాలి రివ్వున తలపులు తట్టి
ప్రాణ నీవు చరచి కదలేను.

* * *

చెట్లు ఎక్కడికి పరుగిడేను
ఉన్న చోటున ఉలికిపడేను!
భగ్నమైన స్మృతులు నిలిచేను
శూన్యమైన గగన కళ నిండి.

* * *

ప్రతి పూవు అవల బింబమై మెరసి
ప్రతి శాఖ కొరవి దీపమై కదలి
నిలచేను పొగలు ధూమపంక్తులుగా
ప్రతి కొండ అడవి, వేల్పాకనీ నిధిగా

* * *

కర్మపేరిట గుహలో క్షిప్తమై
స్వప్న వీచికల తమోముద్రలో
వూగులాడు మనసు చూచేన? ఈ
వర్ణకాంతుల వెలిగే వాస్తవం!

* * *

నిన్న ఆకులు డుల్లిన వనం
రేపు ఆశ చిగుర్చు సృజనం.
నిన్న గింజలు రాలిన పొలం
రేపు విత్తడమూ అవసరం.

* * *

ధమనుల్లో నర్తించే అగ్నితో
కదలే సంధ్యాకాలం అంతటా
హృదయంలో వర్షించే మబ్బుతో
దిశలన్నీ సామీప్యం పొందనీ.

* * *

స్వర్గం నుండి భూతలానికి
స్వప్నం నుండి వాస్తవానికి
రానీ జీవితం, శిలాతలి
లో జీవం నటించు వూహలో.

* * *

ఎవరా వ్యక్తి జీవించేది
నదిలో సూర్యబింబం లాగ!
అతడే అన్ని గుండెల్లోను
వెలిగే ప్రాణదీపం అంటే!

*

వస్తున్న కౌన్సిలర్‌గారి పెద్దమ్మాయిని చీకట్లో ఎవరో పైట లాగి వాటేసుకోబోతే వాణ్ణి తరిమి కొట్టి, "బద్మాషోళ్ళు ఎక్కువైనారు. ఒంటరిగా రేడో ఆటకు మీ బేటీని పంపకండి" అని ఆ పిల్లను తల్లి దండ్రులకు కప్పగించి, రాత్రి పహరా కాస్తూ, అదే చోటున పేకాటలో పడిపోయిన లాకెట్టునుకూడా పట్టు కెళ్ళి మరునాడే ఇచ్చేశాడతను. ఇంకేమైనా పోయాయో ఏమిటో? ఆ బద్మాషెద్మి లాక్కుని పారిపోయాడేమో.

ఎందుకు పిలుస్తున్నారో ఏమిటో అని కొట్టు మిట్టాడతుంటే వాలంటీర్ వచ్చి బహద్దూర్ పక్కనే నుంచున్నాడు.

* * *

స్వరాజ్య సమరంలో జైలు కెళ్ళానని తప్పుడు సర్టిఫికేట్లను పుట్టించి నెల కింతని ఇంట్లో పోసు కుంటున్న త్యాగమయులున్న మన దేశంలో—

తాను "క్విట్ ఇండియా" ఉద్యమంలో జైలు కెళ్ళినా, దానికి ప్రతిఫలం ఆశించడం పాపం భారత మాత కొడుకుగా అది తన కనీస ధర్మమని చెప్పి—

బతకలేక బడి పంతులుగా కాక బడి పంతులుగా బతకాలనే తపనతో బతుకుతూ—

తన దగ్గర ఎక్కాలు నేర్చుకుని ఆ ఆలు దిద్దు కున్నవాళ్ళు ఐ. ఏ. ఎస్ లు, ఐ. పి. ఎస్ లు, ఇంజ నీర్లు, డాక్టర్లూ అయి దేశ విదేశాల్లో ప్రముఖ స్థానాలు వహిస్తున్నా, వూరిని ఏలుతున్న మోతబరు లందరూ తన కొక నాడు శిష్యులైనా—

"నమస్కారం మాస్టారూ! మే మేం చేయగలం మీకు" అంటే—

"గుర్తుంచుకున్నావులే భడవా అదే చాలు" అని నిండుగా ఆశీర్వదిస్తూ—

జాతికే వెన్నెముక లాంటివారు వంగి పోయి నడవలేక కూలిపోతున్న పెంకుటింట్లో ఉంటూ భళ్ళు భళ్ళున దగ్గుతున్న నారాయణమూర్తి మాస్టార్ని కార్యదర్శి సాదర పూర్వకంగా వేదిక వైపు తీసుకు వెళుతున్నాడు. ఆచార్యుల వారు అధ్యక్ష పీఠ మలంక రించారు.

కార్యదర్శి మైకు ముందు నిలబడి

"పుర జనులారా! మీ రందరూ ఈ సభకు విచ్చేసినందుకు మే మంతా ఋణపడి ఉన్నాం మీకు.

అదుగో వస్తున్నారు అటు చూడండి.

ఎండనక వాననక రక్తాన్ని చెమటగా మారుస్తూ, వయసు వచ్చినప్పటినుంచి రి వారందరికీ ఉత్తరాలు పంచుతున్న పోస్ట్‌మన్ రామయ్య!

ఎప్పుడు లేస్తాడో ఏమిటో తెలియదు కాని తన కున్న డొక్కు సైకిలు కో సారి మూలిగి మూల పడినా, కాలి నడకన నడగళ్ళు పడినా తెల్లవారే సరికల్లా మనకు పత్రికలు అందించే పేపరోడుగా పిలవబడుతున్న ఇబ్రహీం.

తెల్లని బట్టలతో తళతళ మెరుస్తూ, మల్లె పువ్వు లాంటి మనసుతో మందుల కన్నా మిన్నగా అనునయమైన ఆమె మాటలే బాధను మరపింప చేస్తాయని నన్నె కెక్కి, అలు పూ సలు పూ లేకుండా రాత్రింబగళ్ళు చిరు నవ్వుతో రోగుల సేవకే జీవితాన్ని అంకితం చేసిన 'మా తల్లి నర్సమ్మగా' పేరు తెచ్చు కున్న నర్స్ మరియమ్మ.

చెత్త కుండీలో కుమ్మరించ వలసిన చెత్తను పక్క వాకిలి ముందో లేక రోడ్డు మధ్యనో కుమ్మ రిస్తున్న మన అనాగరికతను పాతికేళ్ళకు పైగా చిరునవ్వుతో భట్టుకుంటూ, తిట్టుకోకుండా, మట్టి కొట్టుకు పోయిన బట్టలతో కొడుకు కోడళ్ళతోటే తాకుండా మనవులతో సహా మన వూరిని పరి శుభ్రంగా ఉంచుతున్న పాకీ పైడమ్మ!

ఎక్కడి వాడో ఇక్కడి కొచ్చి మన వేష భాష లతో మనలో ఒకడిగా మారి, ఇంట్లో మనం హాయిగా గుర్రు పెట్టి నిద్ర పోతుంటే, వర్షమైనా చలైనా రాత్రుళ్ళు 'పహరా హుషార్' అంటూ, మన మిచ్చే పది రూపాయల కోసం ప్రాణాలు సైతం లెక్క చేయని గూర్ఖా బహదూర్.

ఏ పని ఎవరు చేస్తున్నా ఎలా చేస్తున్నా రన్నదే ముఖ్యం. తమ ఉద్యోగ ధర్మాన్ని అహోరాత్రాలు నిర్వర్తిస్తూ కూడా అట్టడుగున గుర్తింపు లేకుండా ఉంటున్న ఎందరో మహానుభావులందరికీ వందనములు!

ముందుగా కొంతమందిని ఉడతా భక్తిగా సత్క రించాలని మా "యువజన సమితి" సంకల్పించింది.

అన్యాయంగా జీవితంలో మెట్లెక్కిన వాళ్ళకు మనం పట్టం కడుతున్నాం కాబట్టే నిజాయితీతో ఉన్న నలుగురూ నిస్పృహతో నీరసించి పోతున్నారు.

మేము పిచ్చివాళ్ళం కాదు. మీ రంతా మరిచి పోయిన మానవతా విలువల్ని గుర్తు చేయడమే మా కర్తవ్యం.

ఇటువంటి సత్కార్యాన్ని తల పెట్టమని మమ్మల్ని ప్రోత్సహించిన నారాయణమూర్తి మాస్టారికి మా 'యువజన సమితి" సర్వదా ఋణ పడి ఉంటుంది.

అందుకే ఆయన చేతి మీదుగానే ఈ ఐదు గురికీ ఈ రోజున సన్మానం చేయాలని సంకల్పించాం.

మీ ముందు కొస్తున్న వారికి జేజేలు కొట్టండి" అని కార్యదర్శి అనగానే వాలంటీర్లు సగౌరవంగా ఆ అయిదుగుర్ని వేదిక వైపుకు తీసుకు వస్తున్నారు.

తమను పిలిచినప్పుడు అందర్నీ తొక్కుకుంటూ వెళితే సన్మానం చేయించుకోడానికి లేటవుతుందని ముందు కుర్చీలోనే ఒదిగి పోయారు. మొట్ట మొదటగా. నేను వర్ణించిన కీర్తికాముకులైన ఆ ఊరి పెద్ద మనుషు లందరూ.

అంతా తారుమారయ్యేటప్పటికి చేరుమాళ్ళతో మొహాలు దాచేసుకుని మెల్లగా అక్కణ్ణుంచి జారు కున్నారు.

వివిధ కోణాల్లోంచి తమ అయ్యవార్లను సన్మా నిస్తున్నప్పుడు ఫొటోలు తీయడానికి వచ్చిన వారి వారి ఫొటోగ్రాఫర్లు నిర్విణ్ణులయ్యారు.

ప్రభుత్వ సారా దుకాణాల్లో ఫ్రీగా పీకల దాకా పట్టించు కొచ్చి, సన్మాన మైనప్పుడు చప్పట్లు కొట్టడానికి వారి అనుచరులు ఆ వూళ్ళో ఉన్న సినిమా హాళ్ళన్నీ ఆ రోజుకి వారి కోసమే రిజర్వు చేయబడ్డాయి కాబట్టి పిల్లి కూతలు, నక్క కూతలు కూస్తూ, ఈలలు వేస్తూ వెళ్ళిపోయారు.

నారాయణమూర్తి మాస్టారు తమ మెడలో దండలు వేస్తుండగా, వినయంతో వణికి పోతూ నోట మాట రాక తమ కళ్ళను తామే నమ్మలేక ఉక్కిరి బిక్కిరై ఆనంద భాష్పాలు రాలుస్తున్నారు వేదిక మీద ఆ అయిదుగురూ.

సామాజిక స్పృహ కలిగిన పిన్నలు, మానవత మూర్తీభవించిన పెద్దలూ, పెద్ద పెట్టున "యువ జన సమితికి జిందాబాద్. యువజన సమితికి జిందా బాద్" అని హర్ష ధ్వానాలు చేస్తున్నారు. *

